COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 28.02.2022

## కేంద్రప్రభుత్వం బల్క్ డీజిల్ ధరలను తగ్గించాలి
## కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి

కేంద్ర ప్రభుత్వం బల్క్ డీజిల్ ధరల పెంచడం వల్ల తెలంగాణలో ఆర్టీసీపై పెను భారం పడుతోంది. ప్రజారవాణా, తదితర రంగాలు సంక్షోభంలో వున్న పరిస్థితులలో ఈ ధరలు పెంచడాన్ని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ నేపథ్యంలో బల్క్ డీజిల్ ధరలు తగ్గించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) కోరుతున్నది.

కేంద్ర ప్రభుత్వం తాజాగా బల్క్ డీజిల్ ధరలను లీటరుకు రు.7లు పెంచింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల తెలంగాణ ఆర్టీసీపై పెనుభారం పడనుంది. తెలంగాణ ఆర్టీసీ ఏటా సుమారు 47 కోట్ల లీటర్ల డీజిల్ ఖర్చు చేస్తుంది. ఆయిల్ కంపెనీలతో ఆర్టీసీ చేసుకున్న ఒప్పందం కారణంగా లీటరుకు రు.4.65లు ఆర్టీసీపై భారం పడనుంది. ఈ పెంపువల్ల ఆర్టీసీపై రోజుకి రు.28లక్షలు, సంవత్సరానికి రు.100 కోట్ల వరకు భారం పడుతోంది. 5 రాష్ట్రాల ఎన్నికల అనంతరం ఈ ధరలు ఇంకా పెద్దఎత్తున పెరిగి ఆర్టీసీపై ఇంధనభారం విపరీతంగా వుంటుంది. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఆర్టీసి మరింత నష్టాల్లో కూరుకుపోనుంది.

కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీపై పడుతున్న భారాన్ని దృష్టిలో వుంచుకొని బల్క్ డీజిల్ ధరలను తగ్గించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని, అప్పటి వరకు ఆర్టీసీపై పడుతున్న భారాన్ని తమిళనాడు తరహాలో రాష్ట్ర ప్రభుత్వమే రియంబర్స్ చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి